# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 344 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 28 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 344 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 28 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ప్రజారోగ్యానికి కూటమి సర్కారు ఉరి బిగిస్తోంది

### సీఎం చంద్రబాబుకు జగన్ బహిరంగ లేఖ

### సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందకుండా చేస్తున్నారని ఆగ్రహం

### వెంటనే ఐదు మెడికల్ కాలేజీలకు అనుమతులు తీసుకురావాలంటూ లేఖ

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ప్రజారోగ్య రంగానికి మీ ప్రభుత్వం ఉరితాడు బిగిస్తోంది అంటూ వైసీపీ అధ్యక్షుడు జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందకుండా చేస్తున్నారని, ఇప్పటికే స్పెషలిస్ట్ డాక్టర్ల సహా సిబ్బంది నియామకాలను ఆపడంతో జీరో వేకెన్సీ పాలసీకి గండి కొడుతున్నారని జగన్ విమర్శించారు. మరోవంక బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నీరుగారుస్తున్నారని, తద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం తిరిగి ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకువస్తున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది కొత్తగా
ప్రారంభం కావాల్సిన ఐదు మెడికల్ కాలేజీలను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ ఏడాది ఆయా కాలేజీల్లో తరగతులు ప్రారంభం కాకపోవడం మీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని జగన్ స్పష్టం చేశారు. “అన్ని వసతులు ఉన్నప్పటికీ మీ వైఖరి కారణంగా ఈ కాలేజీలకు గ్రహణం పట్టింది. కేంద్రంలోని బీజేపీతో పొత్తు ఉన్నప్పటికీ మీరు అనుమతులు తెచ్చుకోలేకపోయారు. ఇది మీ వైఫల్యమే. మీ మద్దతుపైనే కేంద్ర ప్రభుత్వం



ఆధారప డి ఉంది. ఆ పలుకుబడిని వాడుకుని ఆ ఐదు మెడికల్ కాలేజీలకు వెంటనే అనుమతులు తీసుకురావాలని కోరుతున్నాను” అంటూ జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

## మూలన పడిన మీ వాహనం ఇస్తే.. కొత్త కారుపై భారీ డిస్కౌంట్



**పెన్ పవర్ డెస్క్:**కొత్త కారు కొనే వారికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. పాత వాహనాల్ని తుక్కుకు సమర్పించి వాలిడ్ డిపాజిట్ సర్టిఫికెట్ చూపిస్తే కొత్త కారు కొనుగోలుపై డిస్కౌంట్ ఆఫర్ ను కల్పించింది. కమర్షియల్ లేదా ప్యాసెంజర్ వాహనాల తయారీ కంపెనీలు కొత్త వాహనాల కొనుగోలుపై డిస్కౌంట్ కల్పించేందుకు అంగీకరించిందని ఈ మేరకు

వివరాలు 2లో..

## ఓటమిని వైసీపీ ఇంకా జీర్ణించుకోలేకపోతోంది

### పురందేశ్వరి నివాసంలో బీజేపీ నేతల కీలక సమావేశం

### వైసీపీ అరాచక పాలన వల్లే ప్రజలు కూటమికి ఓట్లు వేశారన్న పురందేశ్వరి

### ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ యత్నిస్తోందన్న సత్యకుమార్



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి నివాసంలో నేడు బీజేపీ నేతల కీలక సమావేశం జరిగింది. రాష్ట్రంలో బీజేపీని ఎలా బలోపేతం చేయాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ, ఇటీవలి ఎన్నికల్లో ఓటమిని వైసీపీ ఇంకా జీర్ణించుకోలేకపోతోందని అన్నారు. వైసీపీ అరాచక పాలన వల్లే కూటమికి ఓట్లు వేశారని తెలిపారు. ఇక, అధినాయకత్వం పిలుపు ఇచ్చిన మేరకు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకెళ్లేలా ముఖ్యమంత్రితో చర్చించామని పురందేశ్వరి వెల్లడించారు.

వివరాలు 2లో..

## తెలంగాణలో డెంగ్యూ కట్టడి కోసం స్పెషల్ డ్రైవ్




**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో డెంగ్యూ కట్టడి కోసం స్పెషల్ డ్రైవ్స్ నిర్వహిస్తామన్నారు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.వైరల్ ఫీవర్స్ కట్టడిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ప్రజారోగ్య సంచాలకులు ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల వివరాలు కంట్రోల్ రూంమ్స్ కి అందించాలని తెలిపారు.

వివరాలు 2లో..

## రూల్స్ కి వ్యతిరేకంగా ఉంటే నా ఫామ్ హౌస్ నేనే కూల్చేస్తా..

- పట్టా భూమిలో, రూల్ ప్రకారమే కట్టుకున్నానని వివరణ
- అప్పటి ప్రభుత్వం అనుమతిచ్చాకే నిర్మించుకున్నట్లు వెల్లడి
- నిబంధనలు అతిక్రమించినట్లు తేలితే తానే కూల్చేస్తానని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**కొత్వాల్ గూడలోని తన ఫాంహౌస్ అక్రమ నిర్మాణమంటూ వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తాజాగా స్పందించారు. మంగళవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఈ విషయంపై మాట్లాడారు. కొత్వాల్ గూడలోని సర్వే నెం.13లో తన కుమారుడి పేరుతో

వివరాలు 2లో..

## లిక్కర్ స్కాం కేసులో కవితకు బెయిల్ ఊహించిందే



**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఊహించిందేనన్నారు టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఢిల్లీలో బీజేపీ నేతల ఇళ్ల చుట్టూ తిరిగి వాళ్ల కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. మొన్నటి వరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూశారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ దాసోహం అయ్యిందన్నారు మహేశ్ కుమార్. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయి..ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలు అవుతుందన్నారు. ఇంకా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందన్నారు మహేశ్ కుమార్ గౌడ్.ఆగస్టు 27న సుదీర్ఘ వాదనల తర్వాత కవితకు బెయిల్ ఇస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కాంలో 2024, మార్చి 15వ తేదీన హైదరాబాద్ లో కవితను ఈడీ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత ఢిల్లీకి తరలించారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు కవిత. ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఈడీ, సీబీఐ విచారణ నడుస్తుంది. ఈ రెండు కేసుల్లోనూ సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

### మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో

## చేరిన ఏలూరు మేయర్ నూర్జహాన్



- వైసీపీకి మరో ఎదురుదెబ్బ
- వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన నూర్జహాన్, ఆమె భర్త పెదబాబు
- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నారా లోకేశ్

వివరాలు 2లో..

## హీరోయిన్ పై వేధింపులు... స్పందించిన సజ్జల

### ముంబయి నటిపై వేధింపుల వ్యవహారంలో సజ్జలపై ఆరోపణలు

### సజ్జల ప్రమేయం ఉందంటూ ఓ పత్రికలో కథనం

### న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న సజ్జల



**పెన్ పవర్ డెస్క్:**ముంబయికి చెందిన ఓ హీరోయిన్ పై వేధింపుల వ్యవహారం వైసీపీ అగ్రనేత సజ్జల రామకృష్ణారెడ్డి మెడకు చుట్టుకుంది. హీరోయిన్ పై వేధింపుల వ్యవహారంలో సజ్జల ప్రమేయం కూడా ఉందని, సదరు నటిపై తప్పుడు కేసులు పెట్టేలా పోలీసు అధికారులను ప్రభావితం చేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీనిపై సజ్జల స్పందించారు. మీడియాలో తనపై వచ్చిన కథనాలను ఖండించారు. మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయకపోవడం, రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు పెరగడం, హత్యలు, ఆస్తుల విధ్వంసం వంటి పరిణామాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, దాని అనుబంధ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ముంబయి నటిపై వేధింపులు... సజ్జల ప్రమేయం అంటూ వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవం అని సజ్జల పేర్కొన్నారు. కుట్రపూరితంగానే ఈ కథనం వండి వార్చారని

వివరాలు 2లో..

## మీకు మీరుగా తిరిగిస్తేనే మంచిది..

### ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు ఏపీ మంత్రి హెచ్చరిక

- ఆంధ్రప్రదేశ్ లో కూడా హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాల్సి వస్తుందని వార్నింగ్
- ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలూ నాశనం అయ్యాయన్న మంత్రి నారాయణ
- సెప్టెంబర్ 13న మరో 70 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వ్యవస్థలూ నాశనమయ్యాయని మంత్రి నారాయణ ఆరోపించారు. నాటి సీఎం ఇంటికే పరిమితం కావడంతో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ

వివరాలు 2లో..

## సంపాదకీయం

### బొప్పాయి విత్తనాలతో 5 రకాల ఆరోగ్య ప్రయోజనాలివే..

బొప్పాయి పండులోని విత్తనాలను చాలా మంది పడేస్తుంటారు. అయితే దీటిలో చాలా పోషకాలు ఉంటాయి. బొప్పాయి విత్తనాలు తినేందుకు కాస్త వగరుగా ఉన్నా ఆరోగ్యానికి వేమలు చేస్తాయి. బొప్పాయి గింజలు తినడం వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

బొప్పాయి గింజలను నేరుగా కాకున్నా సలాడ్లు, స్మూతీల్లో వేసుకొని తీసుకోవచ్చు. లేకపోతే ఈ గింజలను ఎండపెట్టి ఆ తర్వాత పొడి చేరసుకొని సలాడ్లు, ఫుడ్ లో చల్లుకొని తినొచ్చు.

బొప్పాయి విత్తనాల్లో డైయటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియలను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గేందుకు ఈ విత్తనాలు ఉపకరిస్తాయి. బొప్పాయి గింజల్లో విటమిన్ సీ మెండుగా ఉంటుంది. దీంతో ఇవి తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగవుతుంది.

బొప్పాయి విత్తనాల్లో ఉండే కార్బైన్, ఫైబర్.. పేగుల కదలికలను నియంత్రిస్తాయి. దీని ద్వారా మలబద్ధకం తగ్గేందుకు ఉపకరిస్తాయి. జీర్ణక్రియకు మేలు చేస్తాయి.

బొప్పాయి విత్తనాల్లో ఉండే కెరోటిన్.. ఈస్ట్రోజెన్ సమతుల్యంగా ఉండేందుకు సహాకరిస్తుంది. దీని వల్ల మహిళల నెలసరి సమయంలో నొప్పి తగ్గేందుకు ఈ విత్తనాలు తోడ్పడతాయి.

# రూల్స్ కి వ్యతిరేకంగా ఉంటే నా ఫామ్ హౌస్ నేనే కూల్చేస్తా..

- మొదటి పేజీ తరువాయి

14.14 ఎకరాల పట్టా భూమి ఉందని చెప్పారు. ఆ భూమిని 1999లో కొనుగోలు చేశామని, 2005 లో నిబంధనల మేరకే ఎలాంటి హంగులు ఆర్భాటాలు లేకుండా చిన్న కట్టడం కట్టుకున్నామని వివరించారు. అప్పటి ప్రభుత్వం నుంచి, ఇరిగేషన్ శాఖ అనుమతితో ఫాంహౌస్ కట్టుకున్నామని, నిబంధనలకు విరుద్ధంగా కట్టినట్లు తేలితే తానే దగ్గరుండి కూల్చేస్తానని మహేందర్ రెడ్డి చెప్పారు. తాత, తండ్రుల నుంచి తమది వ్యవసాయ కుటుంబమని, తమ కుటుంబానికి చాలా వ్యవసాయ భూములు ఉన్నాయని చెప్పారు. అలాంటిది ఇంత చిన్న భూమిని కబ్జా చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. అక్కడ ఎలాంటి కాంపౌండ్ లేదని కావాలంటే మీడియా ప్రతినిధులు సహా ఎవరైనా వెళ్లి చూడొచ్చని చెప్పారు. అవసరమైతే పట్టా కాగితాలు కూడా ఇస్తానని చెప్పుకొచ్చారు. వాస్తవానికి అది చిన్న గెస్ట్ హౌస్ అని, అది ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉందనే ఆరోపణల్లో నిజంలేదని మహేందర్ రెడ్డి చెప్పారు. అక్కడికి చుట్టుపక్కల పలు ఫంక్షన్ హాళ్లు, ఇతర నిర్మాణాలు కూడా ఉన్నాయని వివరించారు.

**రేవంత్ రెడ్డిపై ప్రశంసలు..**

హైదరాబాద్ పరిధిలో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలను పునరుద్ధరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చర్యలు బాగున్నాయంటూ పట్నం మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా మెచ్చుకున్నారు. హైడ్రా ఏర్పాటును ఎమ్మెల్సీ ప్రశంసించారు. ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందని పట్నం మహేందర్ రెడ్డి చెప్పారు.

## హీరోయిన్ పై వేధింపులు... స్పందించిన సజ్జల

- మొదటి పేజీ తరువాయి

అర్థమవుతోందని అన్నారు. తన వ్యక్తిత్వాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆ కథనం ఉందని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

కాగా, పత్రికలో వచ్చిన కథనం ప్రకారం... కృష్ణా జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత, ముంబయికి చెందిన నటి ప్రేమించుకున్నారు. ఆమె పెళ్లి చేసుకోవాలని కోరడంతో సదరు వైసీపీ నేత తిరస్కరించాడు. ఆమెను వదిలించుకునేందుకు సజ్జల సాయం కోరాడు. ఆమెపైనా, ఆమె కుటుంబ సభ్యులపైనా పోలీసులు తప్పుడు కేసులు పెట్టడంలో సజ్జల పాత్ర ఉందన్నది ఆ కథనం సారాంశం.

ఒక పోలీసు అధికారి ముంబయి వెళ్లి ఆ నటిని, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువచ్చారు. వారు బెయిల్ పై విడుదలైన తర్వాత తీవ్ర వేధింపులకు గురయ్యారు. పెళ్లి చేసుకోవాలంటూ మరోసారి వైసీపీ నేతను అడిగినట్టు తెలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నటిని, ఆమె కుటుంబ సభ్యులను హెచ్చరించారని ఆ కథనంలో వివరించారు.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన ఏలూరు మేయర్ నూర్జహాన్

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీకి ఎదురుదెబ్బల పర్వం కొనసాగుతోంది. తాజాగా ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఇవాళ ఆమె తన భర్త పెదబాబుతో కలిసి మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నారా లోకేశ్ నూర్జహాన్, పెదబాబు దంపతులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటే మరికొందరు వైసీపీ నేతలు కూడా టీడీపీలోకి వచ్చారు. ఉండవల్లిలోని నారా లోకేశ్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా పాల్గొన్నారు.

కాగా, చాలామంది కార్పొరేటర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని రాధాకృష్ణ వెల్లడించారు. ఏలూరు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారికి టీడీపీ స్నేహహస్తం అందిస్తుందని అన్నారు.

మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ... వైసీపీ తన ఓటమి నుంచి ఇంకా గుణపాఠాలు నేర్చుకోలేదని, టీడీపీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలుపుకుంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

# మీకు మీరుగా తిరిగిస్తేనే మంచిది..

- మొదటి పేజీ తరువాయి

అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ భూములను, పార్కులను ఆక్రమించారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇలా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వాళ్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములను అప్పగించాలని సూచించారు. లేదంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా తరహాలో మన రాష్ట్రంలో కూడా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి అక్రమార్కుల భరతం పడతామని హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే నెల 13న రాష్ట్రవ్యాప్తంగా మరో 70 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పారు. విశాఖలోని వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ను కూడా ఆధునికీకరిస్తామని వివరించారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని, వాటి విషయంలో ఏం చేయాలనే దానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వివరించారు.

## ఏపీ హెూంమంత్రి అనితను కలిసిన సుగాలి ప్రీతి తల్లి

**2017లో కర్నూలులోని ఓ స్కూల్లో విద్యార్థిని సుగాలి ప్రీతి మృతి**

**ఉరేసుకుని చనిపోయిందన్న పాఠశాల యాజమాన్యం**

**రేప్ చేసి చంపేశారన్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు**

**ఇప్పటికీ అపరిష్కృతంగా కేసు**



ఏడేళ్ల కిందట కర్నూలులోని ఓ ప్రైవేటు స్కూల్లో సుగాలి ప్రీతి అనే విద్యార్థిని ఫ్యాన్ కు ఉరేసుకున్న స్థితిలో విగతజీవురాలిగా దర్శనమిచ్చింది. సుగాలి ప్రీతి ఉరేసుకుని చనిపోయిందని స్కూల్ యాజమాన్యం పేర్కొనగా... స్కూల్ కరస్పాండెంట్ కుమారులు అత్యాచారం చేసి చంపేశారని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ కేసు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సుగాలి ప్రీతి వ్యవహారంపై పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో, సుగాలి ప్రీతి తల్లి పార్వతీదేవి నేడు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ హెూంమంత్రి అనితను కలిశారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయం పట్ల వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... న్యాయం కోసం ఏడేళ్లుగా తిరుగుతున్నామని ఆమె ఆక్రోశించారు. పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీతో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగిందని అన్నారు. సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్టు గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని పార్వతీదేవి వెల్లడించారు. సీబీఐ విచారణ ప్రారంభం కాకపోవడంతో ఢిల్లీ కూడా వెళ్లామని తెలిపారు. ఆ జీవో టిష్యూ పేపర్ తో సమానమని అధికారులు చెప్పడం తమను మరింత కుంగిపోయేలా చేసిందని వాపోయారు. గత ప్రభుత్వం ఫేక్ జీవోలతో తమను మోసం చేసిందని అన్నారు. సీఎస్ గా పనిచేసిన జవహర్ రెడ్డి కూడా తమకు అన్యాయం చేశారని పార్వతీదేవి వ్యాఖ్యానించారు. తాజాగా, ఈ కేసును సీఐడీకి అప్పగిస్తామని హెూంమంత్రి అనిత చెప్పారని, ఈ కేసును సీఐడీ చీఫ్ రవిశంకర్ స్వయంగా విచారిస్తారని హామీ ఇచ్చారని వివరించారు.

## తెలంగాణలో డెంగ్యూ కట్టడి కోసం స్పెషల్ డ్రైవ్

- మొదటి పేజీ తరువాయి

సీజనల్ వ్యాధుల బారినపడ్డవారికి మెరుగైన చికిత్స అందేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు దామోదర.

## ఓటమిని వైసీపీ ఇంకా జీర్ణించుకోలేకపోతోంది

- మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ... వైసీపీ అరాచకాలను ప్రజలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందుకే ఈవీఎం ట్యాంపరింగ్ అంటున్నారని, ఈవీఎం ట్యాంపరింగ్ కు అవకాశమే లేదని సత్యకుమార్ స్పష్టం చేశారు.

### మూలన పడిన మీ వాహనం ఇస్తే..

## కొత్త కారుపై భారీ డిస్కౌంట్

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు.

స్క్రాప్ కంపెనీలు ఈ డిస్కౌంట్ కు ఒకే చెప్పాయన్నారు నితిన్ గడ్కరీ. అంటే పాత వాహనం స్క్రాప్ కు ఇచ్చినట్టు సర్టిఫికెట్ చూపిస్తే కొత్తగా కొనుగోలు చేసే వాహనాలపై డిస్కౌంట్ పొందవచ్చు. తమ పాత వాహనాలను స్క్రాప్ చేసి కొత్త వెహికల్ కొనుగోలు చేసే వారికి దాదాపు 1.5 శాతం నుంచి –3.5 శాతం డిస్కౌంట్ ఇచ్చే అవకాశం ఉంది.

ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (సియామ్) సీఈవోలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అంతేగాకుండా ఆటో రంగానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు.

దేశంలో 1000 వాహనాల స్క్రాపింగ్ కేంద్రాలు.. 400 ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ సెంటర్లు అవసరమని నితిన్ గడ్కరీ 2023లో చెప్పిన సంగతి తెలిసిందే..

## కవితకు బెయిల్... కేటీఆర్, హరీశ్ రావులకు కేసీఆర్ ఫోన్

**ఫోన్ చేసి కూతురు బాగోగులు తెలుసుకున్న కేసీఆర్**

**కవిత రాక కోసం సిద్ధమవుతున్న ఎర్రవెల్లి ఫామ్ హౌస్**

**కవిత అరెస్ట్ అయ్యాక ఇప్పటి వరకు కూతురును కలవని కేసీఆర్**



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన తన కూతురు కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తనయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావులతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. కూతురు బాగోగులు తెలుసుకున్నారు. కవిత అరెస్టైన మొదట్లో కేసీఆర్ ఈ అంశంపై స్పందించలేదు. అమె అరెస్టైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన తన కూతురును కలవలేదు. అయితే లోక్ సభ ఎన్నికలకు ముందు కవిత అరెస్ట్‌పై ఆయన స్పందించారు. కూతురు అరెస్టైతే ఓ తండ్రిగా బాధ ఉండదా? అని వాపోయారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి దొరికిపోయిన బీజేపీ తన కూతురును ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇరికించిందని ఆయన ఆరోపించారు. కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తుందన్నారు.

# లక్ష మందిని చంపిన మెరుపులు..ఇండియాలోనే ఇది



దశాబ్ధకాలంగా వాతావరణంలో మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి. వాయు కాలుష్య, ధ్వని కాలుష్యం, నీటి కాలుష్యం ఇలా వాతావరణం మొత్తం పొల్యూట్ కావడం భారత్ తో పాటు ప్రపంచ దేశాలకూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా ప్రపంచ పర్యావరణంలో మార్పులపై తీవ్ర ఆందో ళన వ్యక్తం చేసింది. అయితే వాతావరణంలో మార్పులు సహజంగా ఏర్పాడాల్సిన రుతచక్రాలను అస్తవ్యస్థం చేస్తున్నాయి..ఇందులో భాగంగా ప్రకృతి విపత్తులు పెరుగుతున్నాయి. పిడుగుపాటుతో అనేకమంది మృతి చెంతున్నారు.

దేశవ్యాప్తంగా పిడుగుపాటు ప్రమాదం కారణంగా మరణాలు ప్రమాదక స్థాయిలో పెరుగుతున్నాయి. 2010 నుంచి 2020 మధ్యకాలంలో పిడుగుపడి జరిగిన మరణాల సంఖ్య ప్రమాద కర స్థాయిలో పెరిగాయని ఒడిశాలోని బాలాసోర్ లోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం నేతృత్వంలోని పరిశోధకుల బృందం నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటాను అధ్యయనం చేసింది.


వాతావరణలో మార్పులు , విపరీత ధోరణలు.. అధిక పిడుగుపాటుకు దోహదం చేస్తున్నట్లు అధ్యయనాల్లో తేలింది. 1967 నుంచి 2020 మధ్య పిడుగుపాటుకు మరణాలు 1లక్షా01వేల 309 ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే కేవలం 2010నుంచి -2020 మధ్య కాలంలో పిడుగు పాటు మరణాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి.

%ూశ్రీంశీ =ఖుం% :- 6 లక్షల ఉద్యోగాలతో యాపిల్ వేల కోట్ల పెట్టుబడులు 2010నుంచి 2020 మధ్య కాలంలో దేశంలో పిడుగుపాటుల కారణంగా మరణాలు ప్రమాదకర స్థాయిలో పెరిగాయి. వాతావరణ-మార్పు ప్రేరేపిత విపరీత వాతావరణం మరిన్ని మరణాలను ప్రేరేపించే అవకాశం ఉందంటున్నారు పరిశోధకులు. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా పెరిగిన ఫ్రీక్వెన్సీ మెరుపు దాడుల తీవ్రత గడిచిన దశాబ్ధ కాలంలో దేశంలో

మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి దారితీసిందన్నారు. సంవత్సరానికి సగటు 1876 మరణాలు నమోదు అవుతున్నట్లు డేటా చెబుతుంది. డేటా ప్రకారం.. మొదట నాలుగు దశాబ్దాలో 71వేల 505 మరణాలు నమోదు కాగా.. కేవలం 2010నుంచి 2020 మధ్య కాలంలో 29వేల 804 మరణాలు అంటే మొత్తం మరణాల్లో మూడో

వంతు కేవలం పది సంవత్సరాల్లోనే నమోదు అయ్యాయని డేటా చెబుతుంది.రానున్న రోజుల్లో పిడుగుపాటు కారణంగా మరణాలు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ-మార్పు ప్రేరేపిత విపరీత వాతావ రణం మరిన్ని మరణాలను ప్రేరేపించే అవకాశం ఉందంటున్నారు .

# గోవర్ధనగిరిలోని అందాల గుట్టలో.. అంజన్న ఆలయం.. వరదపాశం ఇక్కడ స్పెషల్



ఎక్కడైనా పచ్చని పంట పొలాలు, అందమైన దృశ్యాలు కనిపిస్తే.. వావ్ సూపర్ స్పాట్.. అచ్చం కోనసీమలా భలే ఉంది. కదా! అంటుంటాం. అలాంటి స్పాట్ మన తెలంగాణలోనూ ఒకటుంది. అదే సిద్దిపేటలోని గోవర్ధనగిరిలోని సంజీవరాయుని గుట్ట. శ్రావణమాసం సందర్భంగా ఈ గుట్ట టూరిస్టులు, భక్తులతో నిండిపోతుంది.గుట్ట మీద నుంచి కిందకు చూస్తే ప్రకృతి సమ్మక్క సారలమ్మ గద్దెలు కూడా ఉన్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం. ఎటు చూసినా పచ్చని పొలాలు కనిపిస్తాయి. ఈ గుట్ట సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరిలో ఉంది. వంద ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ గుట్టపైకి ఎక్కుతుంటే తిరుపతి కొండను ఎక్కుతున్న ఫీలింగ్ కలుగుతుంది. గుట్ట ఎక్కుతున్నప్పుడు రకరకాల జంతువులు, పక్షులు కనిపిస్తాయి. గుట్టపై ఉన్న చారిత్రక కట్టడాలు ఆకట్టుకుంటాయి. చాళుక్యులు నిర్మించిన ఖిల్లా. నీటి కొలను, సొరంగం, రేగొండ దర్వాజ, ఆంజనేయ స్వామి గుడిని ఇక్కడ చూడొచ్చు. పరిసర ప్రాంతాలు అరకు లోయ మాదిరిగా, ప్రకృతి పచ్చని చీర కట్టుకున్నట్టు ఉంటుంది. గుట్ట కింది భాగంలో సమ్మక్క సారలమ్మ గద్దెలు కూడా ఉన్నాయి.

శ్రావణ మాసంలో ఇక్కడ వన భోజనాలు చేస్తారు. వానలు కురవాలని, పంటలు బాగా పండాలని గుట్ట మీద అంజనేయస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అంజనేయుడిని దర్శించుకోవడానికి రెండు బండరాళ్ల మధ్య నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఒకరు మాత్రమే వెళ్లే వీలుంటుంది. ఇక్కడ గుడిని దర్శిస్తే.. కొండగట్టు అంజన్నను చూసిన అనుభూతి కలుగుతుందంటారు భక్తులు.వర్షాలు బాగా కురవాలని గొల్లకుర్మ యాదవులు ఈ గుట్టపై వరదపాశం నిర్వహిస్తారు. ఇది మొత్తం ఆసక్తిగా ఉంటుంది. గ్రామం నుంచి గంపలో బియ్యం, బెల్లం, పాలు, ఇతర ఆహార పదార్థాలు పెట్టుకుని, డోలు చప్పుళ్లతో ఊరేగింపుగా గుట్టపైకి తీసుకొస్తారు. గుట్టపై స్నానం చేసి వరదపాశం తయారు చేసి కోనేరు సమీపంలో గుట్టపై పోస్తారు. వేడి వేడి పాశం పారుతూ కోనేరులోకి జారిపోతుంది. పండుగను జరుపుకునేవాళ్లు నేల మీద పారు తున్న పాశాన్ని తిని.. ఆ తర్వాత స్నానం చేస్తారు. మహిళలు గుట్టపై బతుకమ్మ ఆడతారు. వరుణ దేవుడిపై పాటలు పాడతారు. ఆ తర్వాత వరద పాశం తీసుకెళ్లి పంట పొలాల్లో చల్లుతారు. వరదపాశం చల్లితే పంటలు బాగా పండుతాయని ఇక్కడివాళ్ల నమ్మకం.

## ఒవైసీ, మల్లారెడ్డి కాలేజీలపై హైడ్రా

# కమిషనర్ కీలక వ్యాఖ్యలు

**ఎఫ్‌టీఎల్ పరిధిలో ఏ కట్టడం ఉన్నా కూల్చేస్తామని స్పష్టీకరణ**

**హైడ్రా నోటీసులు ఇవ్వదు... నేరుగా కూల్చేస్తుందని వ్యాఖ్య**

**ఒవైసీ, మల్లారెడ్డి కాలేజీలకు సమయమిస్తాం... విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యమని వ్యాఖ్య**



ఒవైసీ, మల్లారెడ్డి కాలేజీలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్న ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఏ కట్టడం ఉన్నా కూల్చేస్తామని స్పష్టం చేశారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు ఉంటే హైడ్రా నోటీసులు ఇవ్వదని, నేరుగా కూల్చేస్తుందన్నారు. రాజకీయ చదరంగంలో హైడ్రా పావుగా మారబోదన్నారు.ఒవైసీ లేదా మల్లారెడ్డి అని హైడ్రా చూడదని... కానీ విద్యార్థుల భవిష్యత్తు గురించి మాత్రం ఆలోచిస్తామన్నారు. చెరువులను ఆక్రమించి కాలేజీలు నిర్మాణం చేయడం పొరపాటే అన్నారు. ఎఫ్‌టీఎల్ అనేది చాలా ముఖ్యమన్నారు. అయితే విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాబట్టి... అలాంటి కాలేజీలకు కొంత సమయం ఇస్తామన్నారు.పార్టీలకు అతీతంగా చర్యలు ఉంటాయన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ధర్మసత్రం ఉన్నా కూల్చేస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు హైడ్రా కమిషనర్‌ను కలిసి నగరంలో ఆక్రమణకు గురైన పలు చెరువులకు సంబంధించిన వివరాలను ఇచ్చారు. ఈ ఫిర్యాదు నేపథ్యంలో హైడ్రా కమిషనర్ స్పందించారు.

## ఈ చిన్నదాంట్లో కబ్జా చేయాల్సిన అవసరం నాకు లేదు..

# ఫాంహౌస్ ఆరోపణలపై పట్నం మహేందర్ రెడ్డి



తెలంగాణాలో హైడ్రా కూల్చివేతల పరంపర నడుస్తోంది. చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా. చెరువుల అక్రమణను సీరియస్ గా తీసుకున్న రేవంత్ సర్కార్.. ఆక్రమణకు పాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలేది లేదని తేల్చి చెబుతోంది. ఈ క్రమంలో ఇటీవలే తుమ్మిడికుంట చెరువును ఆక్రమించి నిర్మించిన హీరో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ ను కూల్చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి సంబంధించిన ఫామ్ హౌస్ పై కూడా గత కొంతకాలంగా ఆరోపణలొస్తున్నాయి.

తన ఫామ్ హౌస్ పై ఆరోపణలొస్తున్న క్రమంలో స్పందించారు పట్నం మహేందర్ రెడ్డి. తన ఫామ్ హౌస్ రూల్స్ కి విరుద్ధంగా ఉంటే తానే దగ్గరుండి కూల్చేస్తానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనుమతులు తీసుకొనే నిర్మించామని అన్నారు. తాను ఆక్రమించి కట్టినట్టు నిరూపిస్తే కేటీఆర్ వచ్చి అక్రమ కట్టడాలు కూల్చుకోవచ్చని అన్నారు.కేటీఆర్ తెలియక నాపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

చెరువులు అక్రమించినవాళ్లపై చర్యలు తీసుకోవటాన్ని సమర్థిస్తున్నానని అన్నారు. కబ్జాలు చేయాల్సిన అవసరం తనకు లేదని, ఆరోపణలు చేస్తున్న భూమి పట్టా భూమి అని అన్నారు.ఆ భూమి ధరణిలో తన కుమారుడు పేరు పై ఉందని అన్నారు. తనకు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, తాను కట్టింది అక్రమమని తేల్చి నోటీసులు ఇస్తే, ఆరోజే వెళ్లి కూల్చేస్తానని అన్నారు. గండిపేట చెరువు పైభాగాన కొత్వాల్ గూడ లో 14.14 గుంటల భూమిని 1999లో భూమిని కొనుగోలు చేశానని, పట్టా ల్యాండ్ తీసుకొని మామిడి తోట, వరి సాగు చేస్తున్నానని అన్నారు. హంగులు, ఆర్భాటాలు లేకుండా చిన్న ఇల్లు కట్టుకున్నానని అన్నారు మహేందర్ రెడ్డి.

# చెల్లి కోసం... ఢిల్లీలో ఆటో ఎక్కిన కేటీఆర్

**కవితకు బెయిల్ వచ్చాక పరుగులు పెట్టిన కేటీఆర్**

**పత్రాలు సమర్పించేందుకు న్యాయవాదులతో కలిసి పరుగు**

**ట్రాఫిక్ జామ్ కావడంతో ఓ సమయంలో ఆటోలో ప్రయాణించిన కేటీఆర్**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో ఆటో ఎక్కారు. తన చెల్లెలు కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన అనంతరం కోర్టులో అవసరమైన పత్రాలు సమర్పించేందుకు ఆయన న్యాయవాదులతో కలిసి పరుగులు పెట్టారు. ఈ క్రమంలో ఓ సమయంలో కేటీఆర్ ఆటో ఎక్కారు.సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన తర్వాత కారులో బయలుదేరారు. అయితే ట్రాఫిక్ జామ్ కావడంతో కేటీఆర్ కారును వదిలి ఆటో ఎక్కారు. సుప్రీంకోర్టు నుంచి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసానికి ఆటోలో వెళ్లారు. తన సోదరి బెయిల్ ప్రక్రియను ఈరోజే పూర్తి చేసి, చెల్లిని జైలు నుంచి విడిపించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారు. కవిత ఈ రోజు జైలు నుంచి విడుదలయ్యే అవకాశముంది.

# వరుసగా రెండో రోజు కూడా 25 వేలకు ఎగువన ముగిసిన నిఫ్టీ

**అంతర్జాతీయంగా మిశ్రమ సెంటిమెంట్లు**

**ప్రాఫిట్ బుకింగ్ కు దిగిన ఇన్వెస్టర్లు**

**ఫ్లాట్ గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు**




భారత స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఫ్లాట్ గా ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయంగా సానుకూల, ప్రతికూల సెంటిమెంట్ల ప్రభావం భారత మార్కెట్ పై పడింది. సెన్సెక్స్ 13.65 పాయింట్ల వృద్ధితో 81,711 వద్ద ముగిసింది. నిఫ్టీ 7 పాయింట్ల స్వల్ప లాభంతో 25,017 వద్ద స్థిరపడింది. వరుసగా రెండో రోజు కూడా నిఫ్టీ 25 వేలకు ఎగువన ముగియడం విశేషం. కాగా, నేటి ట్రేడింగ్ పై నిపుణులు స్పందిస్తూ, మదుపరులు ప్రాఫిట్ బుకింగ్ కు మొగ్గుచూపడంతో సూచీలు ఫ్లాట్ గా ముగిశాయని వివరించారు. సెప్టెంబరులో వడ్డీ రేట్ల సవరణ ఉంటుందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రకటన ఓవైపు, అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ, భౌగోళిక సంక్షోభాలు మరోవైపు స్టాక్ మార్కెట్ తీరుతెన్నులను శాసించాయని పేర్కొన్నారు. ఇక, ఇవాళ్టి ట్రేడింగ్ లో బజాజ్ ఫిన్ సెర్వ్, మారుతి సుజుకి, ఎల్ అండ్ టీ, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్, సన్ ఫార్మా, యాక్సిస్ బ్యాంక్, భారతి ఎయిర్ టెల్ షేర్లు లాభాలు అందుకున్నాయి. టైటాన్, జేఎస్ డబ్ల్యూ స్టీల్, హెచ్ యూఎల్, టాటా మోటార్స్, ఎన్టీపీసీ, ఐటీసీ, పవర్ గ్రిడ్, రిలయన్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి.

# కవిత బెయిల్ బాండ్స్ అంగీకరించిన రౌస్ అవెన్యూ కోర్టు... రిలీజ్ ఆర్డర్స్ జారీ

**కవిత పూచీకత్తు బాండ్లను సమర్పించిన భర్త, ఎంపీ రవిచంద్ర**

**కవితను విడుదల చేయాలని రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు**

**ఒక్కో కేసులో రూ.10 లక్షల చొప్పున బాండ్ సమర్పించాలన్న సుప్రీంకోర్టు**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కవిత పూచీకత్తు బాండ్లను రౌస్ అవెన్యూ కోర్టు అంగీకరించింది. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో కవితకు భర్త అనిల్ కుమార్, ఎంపీ రవిచంద్ర పూచికత్తు ఇచ్చారు. కాసేపట్లో కవిత తీహార్ జైలు నుంచి బయటికి రానున్నారు. అంతకుముందు సుప్రీంకోర్టు కవితకు బెయిల్ ఇస్తూ తీర్పు చెప్పింది. బెయిల్ అనంతరం ట్రయల్ ప్రొసీడింగ్స్‌కు క్రమం తప్పకుండా హాజరు కావాలని, త్వరితగతిన విచారణకు సహకరించాలని జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం కవితను ఆదేశించింది.సీబీఐ, ఈడీ కేసులలో ఒక్కో కేసుకు సంబంధించి రూ.10 లక్షల చొప్పున బాండ్ సమర్పించాలని కవితను సుప్రీంకోర్టు ఆదేశించింది. సాక్ష్యాధారాలను తారుమారు చేయడానికి లేదా సాక్షులను ప్రభావితం చేయడానికి ఎలాంటి ప్రయత్నం చేయకూడదని సూచించింది.

# కడప ఎస్పీ హర్షవర్ధన్ ను కలిసి ఫిర్యాదు చేసిన దస్తగిరి

వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి నేడు కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ను కలిశాడు. జగన్, భారతీ రెడ్డి, అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి తనను ఐదేళ్ల పాటు ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదు చేశాడు. వైసీపీ హయాంలో పోలీసులు కట్టు బానిసలుగా మాదిరిగా పనిచేశారని దస్తగిరి పేర్కొన్నాడు. జైల్లో ఉన్నప్పుడు అధికారులు తనను హింసించారని, కడప జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్ వైసీపీ నేతలకు తొత్తుగా మారాడని ఆరోపించాడు. దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి తనను ప్రలోభాలకు గురిచేశాడని, వివేకా హత్య కేసులో రాజీకి రావాలని డబ్బు ఆశ చూపారని వెల్లడించాడు. చైతన్యరెడ్డి మాట వినకపోవడంతో జైలులో తనను హింసించారని దస్తగిరి వాపోయాడు. తాను జైలులో ఉన్నప్పటి సీసీ టీవీ ఫుటేజిని తొలగించారని ఆరోపించాడు. ఆనాటి ఘటనలపై విచారణ జరిపించాలని ఎస్పీని, సీబీఐని కోరుతున్నానని, తప్పుచేసిన వాళ్లకు శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశాడు.

# ఆ ఇద్దరిలో ఒకరు నా బయోపిక్‌లో నటిస్తే చూడాలని ఉంది: శిఖర్ ధావన్



దశాబ్దకాలంగా టీమిండియా ఓపెనర్ గా భారత విజయాల్లో కీలక పాత్ర పోషించిన శిఖర్ ధావన్ తన అంతర్జాతీయ క్రికెట్ కు ఆదివారం (ఆగస్టు 25) రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ తో పాటు దేశీయ క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు. ఐపీఎల్ తో పాటు లెజెండ్స్ లీగ్ లో మాత్రమే గబ్బర్ కనిపించనున్నాడు. అయితే తాజాగా ధావన్ బయోపిక్ తెరపైకి వచ్చింది. తన బయోపిక్ గురించి ధావన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇద్దరు బాలీవుడ్ స్టార్స్ లో ఎవరో ఒకరు తన బయోపిక్ లో నటిస్తే చూడాలని ఉందని చెప్పుకొచ్చాడు.

ఒక షో లో పాల్గొన్న శిఖర్ మీ బయోపిక్ లో ఎవరు నటిస్తే బాగుంటుంది అనే ప్రశ్న ధావన్ కు ఎదురైంది. దీనికి ఈ మాజీ ఓపెనర్ స్పందిస్తూ అక్షయ్ కుమార్ లేదా రణ్‌వీర్ సింగ్‌కు లలో ఒకరు నా బయోపిక్ లో నటిస్తే చూడాలని ఉందని అన్నాడు. బాలీవుడ్ లో అక్షయ కుమార్ కు అన్ని రకాల పాత్రలు చేయగలడనే పేరుంది. మరోవైపు రణ్‌వీర్ సింగ్ ఇండియాలో అత్యంత ఎనర్జిటిక్ హీరో. ఇప్పటికే 83 అనే సినిమాలో కపిల్ దేవ్ పాత్రను ఇతను అద్భుతంగా పోషించాడని ప్రశంసలు దక్కాయి. 2010లో విశాఖపట్నంలో ఆస్ట్రేలియాతో వన్డేల్లో అరంగేట్రం చేసిన ధవన్.. 14 ఏళ్ల కెరీర్‌లో 167 మ్యాచ్‌లు

ఆడాడు. 17 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలు సహా 6793 రన్స్ చేశాడు. 2022లో బంగ్లాదేశ్‌తో చివరి వన్డేలో పోటీపడ్డాడు. 2013లో మొహాలీలో ఆసీస్‌పై టెస్టు అరంగేట్రం చేసిన ధవన్.. 2018లో ఇంగ్లండ్‌తో చివరి మ్యాచ్ ఆడాడు. 34 టెస్టుల్లో 2315 రన్స్ చేశాడు. ఇందులో 7 సెంచరీలు, 5 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 40.61గా ఉంది. 2011లో వెస్టిండీస్‌పై తొలి టీ20 ఆడిన ధవన్ 68 మ్యాచ్‌ల్లో 27.92 సగటుతో 1759 రన్స్ చేశాడు. ఇందులో 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2021లో శ్రీలంకతో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు.

# ఇంగ్లాండ్ వరల్డ్ కప్ జట్టు ప్రకటన.. స్క్వాడ్‌లో ఇద్దరు కొత్త ప్లేయర్లు




టీ20 మహిళల వరల్డ్ కప్ సమీపిస్తున్న తరుణంలో ఒక్కొక్క దేశం తన స్క్వాడ్ ను రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ క్రికెట్ మంగళవారం (ఆగస్టు 27) 15 మందితో కూడిన తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు వెటరన్ ప్లేయర్ హీథర్ నైట్ నాయకత్వం వహిస్తుంది. ఈ ప్రపంచ కప్ కోసం తొలిసారి ఇద్దరు కొత్త ప్లేయర్లను స్క్వాడ్ లోకి చేర్చారు. వికెట్ కీపర్ బ్యాటర్ బెస్ హీత్ కు ఆల్ రౌండర్ ఫ్రెయా కెంప్ మొదటిసారిగా %ు%20 ప్రపంచ కప్ జట్టులో ఎంపికయ్యారు. సెలెక్టింగ్ కోచ్ జాన్ లూయిస్ మాట్లాడుతూ.. జట్టును ఎంపిక చేయడం చాలా కష్టంతో కూడుకుందని.. కొంతమంది టాలెంటెడ్ ఆటగాళ్లకు చోటు లభించకపోవడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. సెప్టెంబర్‌లో ఐర్లాండ్‌తో జరిగే వైట్-బాల్ సిరీస్ కు కూడా ఇంగ్లీష్ బోర్డు తన జట్టులను కూడా ప్రకటించింది. వన్డే, టీ20 లకు కేట్ క్రాస్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తుంది. ఈ టూర్ కు వరల్డ్ కప్ జట్టులోని చాల మంది ప్లేయర్లకు రెస్ట్ ఇచ్చారు.

**మహిళల టీ20 ప్రపంచకప్ కు ఇంగ్లండ్ స్క్వాడ్:**

హీథర్ నైట్ (కెప్టెన్), లారెన్ బెల్, మైయా బౌచియర్, అలిస్ క్యాప్సే, చార్లీ డీన్, సోఫియా డంక్లీ, సోఫీ ఎక్లెస్టోన్, డేనియల్ గిబ్సన్, సారా గ్లెన్, బెస్ హీత్, అమీ జోన్స్, ఫ్రెయా కెంప్, నాట్ స్కివర్-బ్రంట్, లిన్సే స్మిత్, డాని

# తొలి రౌండ్‌లోనే ఓటమి.. టెన్నిస్‌కు స్టార్ ప్లేయర్ రిటైర్మెంట్



ఆస్ట్రియన్ టెన్నిస్ స్టార్ డొమినిక్ థీమ్ సోమవారం (ఆగస్టు 26) తన అంతర్జాతీయ టెన్నిన్స్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. యూఎస్ ఓపెన్ 2024 లో తొలి రౌండ్ లోనే థీమ్ ఓడిపోయాడు. బెన్ షెల్టాన్‌తో జరిగిన ఈ మ్యాచ్ లో 4-6, 2-6,2-6 తేడాతో వరుస సెట్లలో చిత్తుగా ఓడిపోయాడు. ఈ మ్యాచ్ అనంతరం తన కెరీర్ కు భావోద్వేగ వీడ్కోలు పలికాడు. తనకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన ప్రేక్షకులకు ధన్యావాదాలు తెలిపాడు. కేవలం 30 ఏళ్లకే థీమ్ తన టెన్నిస్ కెరీర్ ను ముగించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

"ఇదే కోర్ట్ లో నా కెరీర్ లో ఏకైక టైటిల్ గెలిచాను. ఇక్కడే వీడ్కోలు పలుకుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా కెరీర్ కు సహాయపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు" అని థీమ్ చెప్పకొచ్చాడు. తన నిర్ణయంతో సంతృప్తిగా ఉన్నానని.. సాధారణ జీవితాన్ని గడపాలని అనుకుంటున్నాని థీమ్ తెలిపాడు. 2021 లో మణికట్టు గాయం థీమ్ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపించింది.

2020 లో థీమ్ యూఎస్ ఓపెన్ టైటిల్ గెలుచుకున్నాడు. 5 సెట్ల పాటు జరిగిన ఫైనల్ పోరులో జ్వరెవ్ ను ఓడించాడు. తొలి రెండు సెట్లు ఓడినా చివరి మూడు సెట్స్ వరుసగా గెలవడం విశేషం. ఫ్రెంచ్ ఓపెన్ లో రెండు సార్లు ఫైనల్ కు వచ్చి నాదల్ చేతిలో ఓడిపోయాడు. భవిష్యత్ స్టార్ గా కితాబులందుకున్నా.. నిలకడ లేమి గాయాలతో గత నాలుగేళ్లలో పేలవ ప్రదర్శన కనబరిచాడు.

# తెలుగు సినిమాలపై ఆసక్తి చూపించని భామ..!



అలయ ఎఫ్ స్టైలిష్ ఇన్స్టాగ్రామ్ ఫోటోలు

మలయాళ భామ మాళవిక మోహనన్ తెలుగు సినిమాల మీద ఆసక్తి చూపించట్లేదా అంటే అవుననే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. మలయాళంలో కెరీర్ మొదలు పెట్టి తమిళ, కన్నడ సినిమాల్లో చేస్తున్న ఈ అమ్మడు తెలుగులో మొదటి అవకాశం ప్రభాస్ మూవీ అందుకుంది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ ప్రాజెక్ట్ లో మాళవిక మోహనన్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది. అయితే తెలుగులో డైరెక్ట్ గా సినిమాలు చేయకపోయినా ఆమె నటించిన సినిమాలు డబ్ అయ్యి తెలుగులో రిలీజ్ అయ్యాయి. అలా తెలుగు ఆడియన్స్ కు దగ్గరైంది మాళవిక. ప్రభాస్ సినిమాతో పాటు కోలీవుడ్ లో విక్రం హీరోగా వస్తున్న తంగలాన్ సినిమాలో కూడా అమ్మడు నటిస్తుంది. రీసెంట్ గా రిలీజైన తంగలాన్ టీజర్ లో మాళవిక లుక్ చూసి ఆమె ఫ్యాన్స్ షాక్ అయ్యారు. ఫోటో షూట్ లో తన గ్లామర్ తో మెప్పిస్తూ వచ్చిన మాళవిక తంగలాన్ లో డీ గ్లామర్ రోల్ లో సర్ ప్రైజ్ చేస్తుంది. ప్రభాస్ సినిమాలో నటిస్తుందని తెలిసి టాలీవుడ్ దర్శక నిర్మాతలు ఆమెకు అవకాశాలు ఇస్తా అంటున్నా మాళవిక మాత్రం నో అనేస్తుందట. ప్రభాస్ సినిమా రిలీజ్ అయ్యాక చేస్తా అని కొందరికి చెబుతుంటే.. రెమ్యునరేషన్ ఎక్కువ డిమాండ్ చేస్తుందని టాక్. తెలుగులో పాన్ ఇండియా సినిమాల మీద అమ్మడి ఫోకస్ ఉందని తెలుస్తుంది. అందుకే మాళవిక మరో తెలుగు సినిమాకు సైన్ చేయలేదు. ప్రభాస్ సినిమా రిలీజ్ అయ్యాకే నెక్స్ట్ తెలుగు సినిమా చేయాలి అప్పుడైతేనే తన రేంజ్ కి తగిన ఛాన్స్ వస్తుందని భావిస్తుంది మాళవిక. సినిమాలు ఎలా ఉన్నా అమ్మడు ఫోటో షూట్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంటున్నాయి.

సౌత్ లో సోషల్ మీడియా ఫాలోయింగ్ లో అదరగొట్టే భామల్లో మాళవిక మోహనన్ ఒకరు. అయితే ఫోటో షూట్స్ మాత్రమే కాదు సినిమాలతో కూడా తన సత్తా చాటాలని కోరుతున్నారు ఆమె ఫాలోవర్స్. మిగతా భామలంతా కూడా తెలుగులో ఛాన్స్ లు వస్తే బాగుంటుందని కోరుతుంటే మాళవిక మాత్రం ఇక్కడ దర్శక నిర్మాతలు ఆమె వెంట పడుతున్నా సరే కాదని చెప్పేస్తుంది. ప్రభాస్ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకున్న మాళవిక ఆ సినిమాతో తన కెరీర్ గ్రాఫ్ పెంచుకుంటుందా లేదా అన్నది చూడాలి. స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినా అమ్మడు వచ్చిన అవకాశాలను కాదని చెప్పడం వల్లే రేసులో మాళవిక వెనుకబడి ఉందని చెప్పుకుంటున్నారు.



ఇటీవల జరిగిన ఈవెంట్‌లో చిత్రాంగద సింగ్ ఎరుపు రంగులో కాలిపోయింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com